'పది' ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ


లింగం అభిలాష్, 10 జీపీఏ, మునగాల


భుక్యా రామ్‌చరణ్, 10 జీపీఏ, మునగాల


జె.గణేష్, 10 జీపీఏ, మునగాల


ఎల్.లోకేష్, 10 జీపీఏ, మునగాల


మునగాల : ఆదర్శ పాఠశాలలో విద్యార్థులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు


చనగాని మానస 8.8 జీపీఏ, వెలిదండ

మునగాల : మండల వ్యాప్తంగా గల 14 ప్రభుత్వ పాఠశాలలు, నాలుగు ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 97.38 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ఎండి.సలీమ్ షరీఫ్ తెలిపారు. కాగా, మునగాల, కొక్కిరేణి, కలకోవ, టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (బాలుర) పాఠశాలలు, తెలంగాణ మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎల్.అభిలాష్, బి.రామ్‌చరణ్, ఎల్.లోకేష్, జె.గణేష్‌లు 10/10 జీపీఏ సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ఎస్.మిరాకిల్, టి.మనుగీత 9.7 జీపీఏ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. మండల వ్యాప్తంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు అభినందన

మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించి తమ ప్రతిభ చాటుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మద్దూరి సాయిఈశ్వరి తెలిపారు. పాఠశాలకు చెందిన ఎస్.మిరాకిల్, టి.మనుగీత 9.7 జీపీఏ సాధించడంతో వారిని మంగళవారం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

మఠంపల్లి : పదవ తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గల 77 మంది విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనబరిచినట్లు మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్ తెలిపారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో 386 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 342 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. గురుకుల విద్యార్థిని కె.వర్షిత 9.7 జీపీఏ సాధించి మండలంలో రెండవ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు జోనస్, కమల, నాగమణి, బాలునాయక్ తదితరులు ఉన్నారు.

మేళ్లచెరువు మండలంలో 94 శాతం ఉత్తీర్ణత

మేళ్లచెరువు : రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మేళ్లచెరువు మండలంలోని విద్యార్థులు 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ సైదానాయక్ తెలిపారు. మొత్తం 350 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 329 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.

215 మంది విద్యార్థులు పాస్

గరిడేపల్లి : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో 91.40 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ చత్రునాయక్ మంగళవారం తెలిపారు. మండలంలో 235 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరు కాగా 215 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. గరిడేపల్లి, గానుగబండ, వెలిదండ, పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వెలిదండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సీహెచ్.మానస 8.8 జీపీఏ, ఆదర్శ పాఠశాలకు చెందిన వి.మనోజ్, హేమంత్‌రెడ్డిలు 8.8 జీపీఏ మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు అభినందించారు.

నేరేడుచర్ల విద్యార్థుల విజయకేతనం

నేరేడుచర్ల : పదవ తరగతి ఫలితాల్లో నేరేడుచర్ల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలోని రాంపురం బీసీ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన రమావత్ పవన్‌కుమార్ 10/10 జీపీఏ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటప్పయ్య తెలిపారు. చిల్లేపల్లిలో నిర్వహిస్తున్న పాలకవీడు మండలంలోని గుడుగుంట్లపాలెంకు చెందిన బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ఎం.నవ్యత, సాయివర్షిణి, సిరి, శ్రావణి, ఉపేంద్ర, వైష్ణవిలు 10/10 జీపీఏ సాధించారు.

మండల టాపర్‌గా గోండ్రియాల విద్యార్థి

అనంతగిరి : పదవ తరగతి ఫలితాల్లో అనంతగిరి మండలంలోని గోండ్రియాల ప్రభుత్వ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని అంగడాల రమ్యశ్రీ 9.8 జీపీఏతో మండలంలో మొదటి స్థానం, మొత్కూరి దివ్యశ్రీ 9.7 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల హెచ్‌ఎం తల్లాడ శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.


అంగడాల రమ్యశ్రీ, 9.8 జీపీఏ, అనంతగిరి


మొత్కూరి దివ్యశ్రీ, 9.7 జీపీఏ, అనంతగిరి


శ్రీలక్ష్మి, 10 జీపీఏ, నడిగూడెం


రేవతి, 10 జీపీఏ, నడిగూడెం


జి.సమంత, 10 జీపీఏ, గుడిబండ


కె.కల్పన, 10 జీపీఏ, గుడిబండ

97.73 శాతం ఉత్తీర్ణత

నడిగూడెం : పదవ తరగతి ఫలితాల్లో నడిగూడెం మండలం 97.73 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్ మంగళవారం విలేకరులకు తెలిపారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శ్రీలక్ష్మి, రేవతి 10 జీపీఏ సాధించారు. స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, బాలికల గురుకుల పాఠశాల, రామాపురం, రత్నవరం, సిరిపురం, కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

కోదాడ మండలంలోని పాఠశాలల్లో..

కోదాడరూరల్ : పదవ తరగతి ఫలితాల్లో కోదాడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 95.24 శాతం ఉత్తీర్ణత సాధించాయి. గుడిబండ, తొగర్రాయిలలో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు.గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జి.సమంత, కె.కల్పన 10 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలవగా, నాజియా 9.8 జీపీఏ సాధించింది. నల్లబండగూడెంలో భావ్యశ్రీ 9.8 జీపీఏ, కాపుగల్లులో బి.పావని, ఎండి.అమ్రాల, గణపవరంలో స్వాతి 9.7 జీపీఏ సాధించారు.

తండ్రి లేకపోయినా తల్లి ప్రోత్సాహంతో..

గుడిబండ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి సమంతకు తండ్రి లేడు. అయినా తల్లి రేణుక, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువులో రాణించి 10 జీపీఏ సాధించింది. ఆ విద్యార్థినిని ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

చిలుకూరు విద్యార్థుల హవా


ముక్కా చరణ్, 9.5 జీపీఏ


శిరీష, 10 జీపీఏ,


నందిత, 10 జీపీఏ,


రక్షిత, 10 జీపీఏ,

చిలుకూరు : పదవ తరగతి ఫలితాల్లో చిలుకూరు మండలంలో విద్యార్థులు 97.16 శాతం ఉత్తీర్ణత సాధించారు. చిలుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముక్కా చరణ్‌సాయి గౌడ్ 9.5 జీపీఏ, కొండాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో శివమణి 9.5 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. మండలంలోని బీసీ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించగా, రక్షిత, శిరీష, నందితలు 10 జీపీఏ సాధించారు. జెర్రిపోతులగూడెం, నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోనూ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

సత్తా చాటిన మైనార్టీ గురుకుల విద్యార్థులు


కారపాటి భవ్య, 10 జీపీఏ


బెల్లంకొండ హేమ, 9.7 జీపీఏ


తోట శివనాగమణి 9.7 జీపీఏ

హుజూర్‌నగర్ : పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థినులు పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి విజయబావుటా ఎగుర వేసినట్లు ప్రిన్సిపాల్ రెహనా బేగం మంగళవారం విలేకరులకు తెలిపారు. 58 మందికి 58 మంది పాస్ కాగా, కారపాటి భవ్య 10 జీపీఏ, బెల్లంకొండ హేమ 9.7 జీపీఏ సాధించినట్లు చెప్పారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 76 మంది విద్యార్థులకు 70 మంది ఉత్తీర్ణత సాధించారని, విద్యార్థి తోట శివనాగమణి 9.7 జీపీఏతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచినట్లు హెచ్‌ఎం లతీఫ్ తెలిపారు. తుపాకుల సత్య 9.5 జీపీఏతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ (బాలుర) ఉన్నత పాఠశాలలో 69 మంది విద్యార్థులకు గాను 67 మంది పది పరీక్షలు రాయగా 60 మంది ఉత్తీర్ణులైనట్లు హెచ్‌ఎం జయవాణీ దేవి తెలిపారు. వారిలో దూళిపాల నరేందర్ 9.3 జీపీఏ సాధించినట్లు తెలిపారు. పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్ (క్యాంప్) ఉన్నత పాఠశాలలో 44 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 39 మంది ఉత్తీర్ణులైనట్లు హెచ్‌ఎం బీరెల్లి శ్రీనివాస రెడ్డి తెలిపారు. వీరిలో ఆర్ గోవర్ధన్, పి ఏలియా 8.7 జీపీఏతో సాధించి మొదటి స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు.

పెరిక కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ ముత్తినేని వీరయ్య


కోదాడరూరల్ : వీరయ్య, కోటేశ్వరరావులను సన్మానిస్తున్న నాయకులు

కోదాడ రూరల్ : పెరిక కులస్తుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పెరిక కల్యాణ మండపంలో పురగిరిక్షత్రియ పెరిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో అయన మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన సేవలను గుర్తించి కార్పొరేషన్ పదవి ఇచ్చిందని, ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. కార్పొరేషన్ ఛైర్మన్ హోదాలో మొదటిసారిగా కోదాడకు వచ్చిన సందర్భంగా ఆయనకు స్థానిక పెరిక కులస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో పాటు నూతనంగా ఎన్నికైన కోదాడ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కందుల కోటేశ్వరరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాయల కోటేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావు, కౌన్సిలర్ తిపిరిశెట్టి సుశీల రాజు, మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు దొంగరి వెంకటేశ్వర్లు, బచ్చు అశోక్, బత్తిని కృష్ణ, బాదే రాము, చిత్తలూరి శివయ్య, రాము, రాములు ఉన్నారు.

రఘువీర్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

పాలకవీడు : నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపునకు ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ విజయ సంకల్ప యాత్ర కన్వీనర్ ముత్తినేని వీరయ్య, ఎంపీటీసీల ఫోరం జిల్లా కార్యదర్శి మీసాల ఉపేందర్ కోరారు. రఘువీర్‌రెడ్డి గెలుపునకు చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం వారు హుజూర్‌నగర్ నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా విజయ సంకల్ప యాత్ర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉపేందర్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితర కుటుంబాల ఓట్లు హస్తం గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీ సభ్యుడు దొంగరి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్ రావు, కీత శ్రీనివాస్, అందె రాజు, రామకృష్ణ, సుబ్బగౌడ్, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో బీజేపీ జెండా ఎగురవేయాలి


హుజూర్‌నగర్ : 22వ బూత్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు


నేరేడుచర్ల : దిర్శించర్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

హుజూర్‌నగర్ : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు దేనుమకొండ రామరాజు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని 225వ బూత్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు సైనికుల్లా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి, కోఆర్డినేటర్ కొల్లోజు నాగేంద్రచారి, బూత్ అధ్యక్షులు శశికళ, రామిశెట్టి లలితమ్మ, కంబాల పాండు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డిని గెలిపించాలి

నేరేడుచర్ల : మే 13న జరగనున్న నల్లగొండ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పార్తబోయిన విజయ్‌కుమార్ కోరారు. మంగళవారం మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చింతలచెరువు సతీష్, విజయ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీను, వెంకటేష్, వెంకన్న, వెంకటరమణ, వినోద్‌చారి, నిఖిల్ తదితరులు ఉన్నారు.

మాధవరెడ్డి మృతి తీరని లోటు


మాధవరెడ్డి (ఫైల్)

అనంతగిరి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముస్కు మాధవరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుముస్కు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుకుల గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం అనారోగ్యంతో మృతి చెందిన ముస్కు మాధవరెడ్డి (75) మృతదేహానికి కోదాడలో నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాధవరెడ్డి మృతి పట్ల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజవర్గ నాయకులు సంతాపం తెలిపారు.

తాటి నర్సిరెడ్డికి నివాళి

గరిడేపల్లి : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తాటి నర్సిరెడ్డి మృతి చెందారు. మంగళవారం ఆయన మృతదేహాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణానాయక్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, కీత జ్యోతిరామారావు, కుక్కడపు గురవయ్య, కుసుమ శ్రీనివాస్‌రెడ్డి, సారెడ్డి వెంకట్‌రెడ్డి, స్రవంతిశోభన్‌బాబు, సైదులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం

హుజూర్‌నగర్ : కేంద్రం ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ఆరోపించారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన మేడే వేడుకల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు ఎన్నో ఏళ్ల కష్టపడి సాధించుకున్న హక్కులను కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌లుగా ఏర్పాటు చేసిందని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కార్పొరేట్ శక్తులే నడిపిస్తున్నాయని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులు ఐకమత్యంతో బీజేపీ ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన కోరారు. అమరుల ఆశయాలను సాధించేందుకు అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు మేడే వేడుకలను జరుపుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు జక్కుల రమేష్, యల్లావుల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులకే మాదిగల మద్దతు


సమావేశంలో మాట్లాడుతున్న చింతా బాబు

కోదాడ రూరల్: ఎంపీ ఎన్నికల్లో మాదిగల మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఉంటుందని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబుమాదిగ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి మాదిగలకు ఎమ్మెల్సీ, రాజ్యసభ, నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. మతోన్మాద బీజేపీని ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏర్పుల చిన్ని మాదిగ, జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కునుకు జానయ్య మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం, నారకట్ల ప్రసాద్, కొత్తపల్లి శ్రీనివాస్, ఉప్పలి వినోద్, రాంబాబు, బాబురావు, వేణు, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీవి అమలు కాని హామీలు


మునగాలలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సత్తయ్యగౌడ్

మునగాల : అసెంబ్లీ ఎన్నికల్లో అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్లమెంటు ఎన్నికల పరిశీలకుడు కటికం సత్తయ్యగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. గత పదేళ్లలో రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో రైతులు, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందాయన్నారు. ప్రస్తుతం రైతుబంధు, విద్యుత్, తాగునీరు అందక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు జిల్లా వాసులకు తాగునీరు అందించలేని అసమర్థులని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు గ్రహించి బీఆర్ఎస్ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. మే 4 తేదీన కోదాడలో నిర్వహించే కేసీఆర్ రోడ్ షోకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, కందిబండ సత్యనారాయణ, తొగరు రమేష్, తొగరు సీతారాములు, ఎలక వెంకటరెడ్డి, కోల ఉపేందర్ ఉడుం కృష్ణ, నాగిరెడ్డి, ఎల్‌పి.రామయ్య, గన్నా నరసింహారావు, వెంకన్న, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రంలో ముగిసిన స్వర్ణోత్సవం


వేడుకల్లో పాల్గొన్న కేవీకే ప్రోగ్రాం ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ నరేష్, శాస్త్రవేత్తలు, రైతులు

గరిడేపల్లి : దేశంలో కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న స్వర్ణోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా కేవీకే ప్రోగ్రాం ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ నరేష్ మాట్లాడుతూ రైతులు సమగ్ర వ్యవసాయ విధానాలను పాటించాలన్నారు. పంటల్లో సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. పత్తి కొయ్యలను కాల్చొద్దని, వాటిని ముక్కలుగా చేసి భూమిలోనే కలిపితే నేల సారం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త నరేష్, మృత్తిక శాస్త్రవేత్త కిరణ్, సస్యరక్షణ శాస్త్రవేత్త ఆదర్శ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పెద్దలక్ష్మయ్య

మునగాల : మండలంలోని ముకుందాపురంలో జాతీయ రహదారి పక్కన మంగళవారం అదే గ్రామానికి చెందిన హెడ్‌కానిస్టేబుల్ పెద్ద లక్ష్మయ్య చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాను సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బూరుగడ్డలో క్షేత్రపాలకుడికి ఘనంగా ఆకుపూజ


ఆకు పూజలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి మంగళవారం ఘనంగా ఆకుపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకుపూజ, గంధ సింధూరం, మన్యసూక్త పారాయణం, శ్రీరామ, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి, అలంకరణ, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు ముడుంబై మనోహరాచార్యులు, హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి


ఎస్‌ఐ లక్ష్మీనర్సయ్య

పాలకవీడు : పంట పొలాల్లో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ లక్ష్మీనర్సయ్య మంగళవారం ఒక ప్రకటనలో రైతులను కోరారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముగిసినందున బోర్లు, బావుల వద్ద విద్యుత్ మోటార్లు, వైర్లు, ఇతర సామగ్రి చోరీకి గురయ్యే అవకాశం ఉందని కావున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు వ్యవసాయ, మోటారు, విద్యుత్ సామగ్రిని భద్రపరుచుకోవాలని తెలి పారు. కొయ్యకాలకు నిప్పు పెడితే ఎండల తీవ్రత దృష్ట్యా మంటలు వ్యాపించి భారీ నష్టం చవిచూడాల్సి వస్తోందని, కొయ్యకాలను నిప్పు పెట్టవద్దని, ఎవరైనా కొయ్యకాలకు నిప్పు పె డితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పదవీ విరమణ పొందిన సాయిబాబుకు సన్మానం


సాయిబాబును సన్మానిస్తున్న పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తూ ఉద్యోగ పదవీ విరమణ పొందిన సాయిబాబును మంగళవారం ఆ సంఘం చైర్మన్ కొల్లు రామారావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రైతులకు ఎరువులు, విత్తనాలు పంపిణీలో సాయిబాబు సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుండెపూరి రాములు, సీఈఓ యలమందరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కిన్నెర నాగయ్య, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యమకారులకు 'గ్యారంటీలు' వర్తింపజేయాలి


మాట్లాడుతున్న ఉద్యమకారులు

గరిడేపల్లి : మలిదశ ఉద్యమకారులకు ప్రభుత్వం గ్యారంటీ పథకాలు వర్తింపజేయాలని బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు మండవ నాగేశ్వర్‌రావుగౌడ్ అన్నారు. మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారులను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని, అమరుల కుటుంబాలకు పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో మాట ఇచ్చి లబ్ధిపొందిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో ఉద్యమకారుల పేరు ఎత్తకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు అంజి, ఆనంద్, బాబు, లక్ష్మణ్, మధు, నాగేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


నడిగూడెంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ

నడిగూడెం : పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నడిగూడెం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను మంగళవారం కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ మౌలిక వసతులను పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్ హేమామాలిని, ఎంపీడీఓ ఎస్‌డి.ఇమామ్, ఎంపీఓ దుర్గాప్రసాద్, తదితరులు ఉన్నారు.

కలకోవలో కార్డన్ సెర్చ్

- ఎలాంటి పత్రాలు లేని 21 బైక్‌లు, రెండు ఆటోలు స్వాధీనం


కార్డన్ సెర్చ్‌కు ముందు పోలీస్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న సీఐ రామకృష్ణారెడ్డి

మునగాల : పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మునగాల మండలంలోని కలకోవలో మంగళవారం రాత్రి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటి పత్రాలు లేని 21 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. కార్డన్ సెర్చ్‌లో మునగాల సర్కిల్ పరిధిలోని ముగ్గురు ఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు, హోమ్‌గార్డులు, పది మంది కేంద్ర బలగాలు పాల్గొన్నట్లు సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు.

'ఊరుచెరువు కబ్జా'

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామ ఊరుచెరువు కబ్జాకు గురవుతోందని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు జోగు అరవింద్‌రెడ్డి అన్నారు. మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కబ్జా విషయమై అధికారులకు అనేక సార్లు విన్నవించినా స్పందన కరువైందని దీంతో కబ్జాదారులు మరింత రెచ్చిపోయి చెరువు శిఖం భూమిలో మట్టి పోశారని తెలిపారు. ఊర చెరువును ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మే డేను జయప్రదం చేయాలి

నేరేడుచర్ల : మే డేను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు పిలుపునిచ్చారు. నేరేడుచర్లలో మంగళవారం నిర్వహించిన వివిధ రంగాల కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, పట్టణ కార్యదర్శి కోదమగుండ్ల నగేష్, శ్రీనివాస్‌రావు తదితరులు ఉన్నారు.